**1980 సంక్రాంతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/- గెలుచుకున్న కథ**

చెడ్డ సంతానం వుంటుంది కానీ, తల్లులు మంచివారేనంటారు. ఆ మాట పూర్తిగా నిజమేనా?

"ఎవరు?"

తడిక చప్పుడికి, నిద్రపట్టక తన్నుకుంటున్న రావులమ్మ గట్టిగా అడిగింది.

లోపలికి వచ్చి, మళ్ళీ తలుపు చేరవేసిన మురారి తల్లికి జవాబివ్వటం ఇష్టంలేనివాడిలా మాట్లాడక లోనికి నడిచాడు.

చింకి చొక్కా, ఎవరో ఇచ్చిన వెలిసిపోయిన పోలియష్టర్ పాంట్ విప్పి కొయ్యకు తగిలించాడు. గుడిసెలో దీపం వుండనా-మాననా అన్నట్టు గుప్పుగుప్పు మంటోంది.

కుండలన్నీ కడిగి బోర్లించి వున్నాయి. వంట ప్రయత్నమేమీ లేనట్టే వుంది.

రావులమ్మ లేచి కూర్చుంది.

అప్పటిదాకా ఆమె పక్కలో వెచ్చగా దూరి పడుకున్న పందికొక్కులాంటి ఎలక-పక్కనే వున్న కలుగులోకి పరుగెత్తింది.

ఇంటినిండా ఎలుకల కలుగులే.

రాత్రి పడుకుంటే తెల్లారేలోగా మనిషినే పీక్కు తినేపాటన్ని ఎలకలు.



ఫోటో : ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం

'వరల్డ్ ఛాంపియన్స్'

మురారి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

ఇంటి పక్కనేవున్న బాబాయి పిల్లలు ఎంతదృష్టవంతులు- చక్కగా చదువు కున్నారు.

ఆఫీసుల్లో ఉద్యోగాలు.

ఇల్లు పాలరాయిలా నున్నటి సిమెంట్ ఫ్లోర్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు- రకరకాల డ్రెస్‌లో వాళ్ళపిల్లలు- దొరబిడ్డల్లా.... పెద్దన్నకి స్కూటర్ కూడా వుంది.

మురారి ఆలోచనలకు అంతరాయంగా పిలిచింది రావులమ్మ.

"పెద్దోడా.... తిండి తింటావా?"

"నువ్వు వంట చేస్తివా?"

"యాడ వంట పేస్తు......ఏం సేస్తు

## పరిచయం

రచయిత్రిగా సుస్థిరస్థానం సంపాదించేవరకు అజ్ఞాతంగా వుండదలిచాను. కథలకంటె కవితలు వ్రాయడం, కవిత్వం కంటె కథలు చదవడం చాలా యిష్టం. ప్రచురణలో ఇది మొదటి కథ కాకున్నా "ఆంధ్రజ్యోతి"లో యిది నా మొదటి కథ. మీ పత్రికలో నా మొదటి కథకే చిన్న బహుమతి యిచ్చినందుకు నా కృతజ్ఞతలు.

—"స్మిత"

చెప్పుమా.... నువ్వు బేగి పారాసే.... డబ్బు తెస్తవను కొంటి. ఇంకొక ఘంటైతే అల్లా పిలుస్తడు...."

"ఆ పిలుస్తడు అల్లా.... ఓర్ని నిన్నా.. ఇంకా దొసా (పది) గాలే." వెక్కిరింతగా అన్నాడు మురారి.

"డబ్బు తెస్తివా.... ఒ పేల్ పోయి ఏదన్నా తెస్తునా?"

కడుపులో ఆకలి కాదననివ్వలేదు.

జేబులో రూపాయితీసి తల్లిచేతిలో పెట్టి

# అమ్మ

స్మిత



“బేగి పోరా …

అయినా రావులమ్మ కదల్లేదు.

“పెద్దోడా ఒక్క ఆ రానా ఇవ్వమీ….

ఒకటే ఉష్ణం (జ్వరం) నాల్క పీకేస్తోంది. మందు తెచ్చుకొంతా,” ఒళ్ళంతా కుదించుకుంటూ అడిగింది.

మురారికి తిక్క రేగింది.

“ఏం మందు తెస్తువే.. నల్లమందా…. నీ సంగతి తెలుసులే బేగి పోరా పో.”

కాళ్ళీడ్చుకొంటూ వెళ్ళింది రావులమ్మ

మురారి దొడ్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కొచ్చాడు. ఆలోచనలు తల్లి మీదకు మళ్ళాయి.

తండ్రి పాము కాటుతో పోయేనాటికి పదేళ్ళవాడు. వెనకాల చిన్నా చితకా ఏడుగురు.

పదేళ్ళొచ్చినా— నాటు సారాయి తాగే తండ్రిగాని నల్లమందు మింగే తల్లిగాని-

చదువుకోమన్లేదు. అయినా అయ్య వచ్చే నాటికి.... అయిదెకరాల పొలం ఈ పదేళ్ళలో - తిండికి- తల్లి మందుకీ కరిగిపోయింది. రోగాలొచ్చినా మందూ మాకుల్లేక- దవఖానల్లేక చిన్నా- చితకా చీకి- పొయ్యారు.

మిగిలింది ఒక్కడు.

రోగాలనేసరికి యాదొచ్చింది.

విన్న రాత్రి వస్తుంటే కుక్క కరిసింది పిక్కమీద.


నెలకు రు. 1000/-లు
సంపాదించండి

ఫొటోగ్రఫీటీచర్ రు.10/-; డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్ రు. 10/-; ట్రాన్సిష్టరు రేడియో గైడ్ రు. 10/-; రేడియో గైడ్ రు. 10/-; వివాహపు జీవితం 100 బొమ్మలతో రు.10/- మెడికల్ సెక్స్‌గైడ్ 88 బొమ్మలతోరు.10/-; టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 10/- 300 కుటీరపరిశ్రమ గైడు రు.20/-; ఎలక్ట్రిక్ గైడు రు. 10/- 350 ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8/- ప్రతి ఒక్కటి పోస్టేజి 1-50

ILFA BOOK DEPOT (25A)
ALIGARH (U.P.)



ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jeevan kalyan (B.B.8)
P.O. KATRI SARAI (GAYA)



డా.పి వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, స్ఖలనము, శుక్లనష్టము రోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడాచికిత్సగలదు.

రావూస్ క్లినిక్,

టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700 & 1010




కుక్క కరిస్తే సూది మందెయ్యాలంట.

సూది మందంటే అసికా పోవల (అస్కా వూరిపేరు) ఈడ దవఖానలేదు. అసికా పోయి రావాలంటే పొయిన కావల.

అందుకే పొద్దున్నుంచి పనిసేసి అయిదురూపాయలు సంపాయించిండు.

తెల్లారి బరంపూర్ బస్‌ల అసికా పోవల.

అబ్బ....!

కాలు ఒకటే పీకుతాంది.

పొద్దుణ్నుంచి తెలవాలేగాని.... యమ బాధగవుంది.

తడిక లాగి-తల్లి లోపలకు వచ్చింది.

తెచ్చిన పొట్లం కొడుక్కిచ్చింది.

మురారి కొంత తిని, కొంత తల్లికిచ్చాడు. రావులమ్మ మనసు మనసులో లేదు

నల్లమందు పడి నాలుగురోజులైంది.

పనిచేసే ఇంటోళ్ళ నడిగి అడిగీ లేదనిపించుకొంది.

ఇక ఆగలేక మధ్యాహ్నం పనిచేసే ఇంట్లో తోముతూ తోముతూ వెండి చెంచా చీరలో చుట్టేసింది.

పని కానిచ్చి వస్తూంది.

మరో ఘడియైతే ఇల్లుదాటేదే.

ఇంతలో మూడేళ్ళ వాళ్ళ బాబు వురికొచ్చి రావులమ్మను చుట్టుకున్నాడు యెత్తుకోమని. అసలే హడావిడిలో వున్న రావులమ్మ.

"నీకు నే నెత్తుకోను" అంటూ పోబోయింది. కాని ఆ పిల్లవాడు గట్టిగా పట్టేసరికి కొంగులో దాచిన చెంచా జారి నేలన బడి ఘల్లుమంది. ఇంకేం వుంది. బ్రహ్మాండం బద్దలైంది.

ఇంట్లో చిన్నాపెద్దా అందరి వ్యాఖ్యానాలు.

"ఇంకేం పోయాయో" అన్న ఎంక్వయిరీలు.

పోలీస్ రిపోర్ట్.

లాఠీతో దెబ్బలు.

ఒళ్ళంతా పచ్చిపుండైంది.

రేపట్నుంచి పనిలేదు. పనిలేకపోతే తిండిలేదు. ఒక్క రూపాయి నల్లమందుంటే....

కాని రూపాయి!

రూపాయెలా రావాలి.

మురారి చెయ్యి కడిగేందుకు దొడ్లోకెళ్ళగా చూసి జేబులో చెయ్యి పెట్టింది.

రెండు రూపాయల నోట్లు - రెండు.

రావులమ్మ గుండె పొంగింది.

ఆ చేతిలో అవ్వలా వుండగానే - తిరిగి వచ్చాడు. మురారి

"ఆ డబ్బు ఉంచమ్మా.... రేపు అసికా పోవల. కుక్క కరిసేసింది. సూది మందు లేకుంటే సస్తాను" విసుగ్గా అన్నాడు.

"ఒక్క రూపాయి ఇవ్వురా.... నువ్వు అసికా పోతందుకి మూడ్రూపాలు సాలు"

"చెప్తే వినవేం. అక్కడ సూది మందిచ్చే బాబుకివ్వాల. ఆడబోతే ఒకటి కాదు రెండు కాదు. పద్నాలుగు సూదులు తీసోక్కవాలంట"

"ఓర్నాయ్నో నాలుగా?"

"నాలుక్కాదు.... పది మరి నాలుగు. అక్కడ పని దొరకాల. సూదులు తీసోక్కవాల. ఆ డబ్బు ఉంచుదూ."

"ఒక్క పదిపైసలు ఇవ్వురా? గుడాకన్నా తెస్తును" (గుడాకు అనేది పళ్ళతో మేసే ఒక రకమైన ముద్ద).

"నీ గుడాకు నువ్వు ఏట్ల బొండి"

తల్లి చేతిలో డబ్బు లాక్కుని షర్ట్ జేబులో పెట్టి షర్ట్ తలకింద పెట్టుకుని ఒరిగాడు.

కాలు జివ్వున లాగేస్తోంది.

మనసుకి తీరిక దొరికేసరికి ఉన్నబాధ పదింతలైంది.

రావులమ్మకి కసిగా వుంది.

ఒక్క పదిపైసలు....

అలవాటుపడ్డ నాలుక పీకేస్తోంది.

* * *

మాగన్నుగా నిద్రపటిన మురారికి విపరీతమైన బాధకి మెళుకువ వచ్చింది.

ఒక్క కాలేకాదు ఒళ్ళు ఒళ్ళంతా లాగేస్తోంది.

కళ్ళు. గుడ్లు రెప్పలు. నాలుక అన్నీ.

ఒకటే దాహం

లేచాడు నీళ్ళు తాగుదామని.

లేచినవాడు లేచినట్లే కూలాడు మొదలు నరికిన మానులా.

కాళ్ళూ చేతులూ స్వాధీనంలో లేవు.

దాహంతో నాలుక చుట్టుకు పోతోంది.

ఏదో చేద్దామని తపన.

పాకుతూ వెళ్ళి మటికుండలో నీళ్ళు - ఒకదాని వెంట ఒకటి పది గ్లాసులు తాగేశాడు.

కాని, దాహం తీరల.

గ్లాస్ జారిపోయింది.

కంచు బరువుకి కుండ ముక్కలైంది.

మురారి ఆనేల మీద అక్కడే ఒరిగిపోయాడు. పిలుపు వికృతంగా బయటకు వచ్చింది.

"భౌ ... భౌ!"

రెండు జాముల ఆ రాత్రి అతని గోడు వినేవాళ్ళే లేరు.

మెలికలు తిరిగి. మెలికలు తిరిగి. విపరీతమైన వేదనతో చివరిసారిగా—

"అమ్మా" అన్నాడో గంట తరువాత.

ఆ తరువాత అంతా శూన్యం.

కాని- నిద్ర పట్టగా చూసి- నాల్రూపాయలూ కొట్టేసి. నల్లమందు పట్టించిన అమ్మ- మాతృమూర్తి నడిరోడ్డున త్రిశంకు స్వర్గంలో వేళ్ళాడుతోందని ఆ కొడుక్కు తెలియదు.

తెల్లారి ఎవరో వచ్చి తట్టి చెప్పేదాకా కొడుకు పోయాడని ఆ తల్లికి తెలియదు.

ఆమె.... అమ్మ. ★


అందరు చదివి తీరవలసిన ఆద్యంతము ఏకబిగిని మిమ్ములను చదివించేవి

యువ రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచనలు

1. చెంగల్వ పూదండ రు. 8-00

(నవలా ప్రియదర్శిని పోటీలలో ప్రథమ బహుమతి పొందినది)

2. పర్ణశాల (ఆంధ్రభూమి సీరియల్) రు. 9-00

3. నిశ్శబ్దం నీకూ-నాకు మధ్య రు. 7-50

(ఆంధ్రప్రభ సీరియల్)

4. డామిట్! కథ అడ్డం తిరిగింది రు. 7-00

పై నాలుగు పుస్తకముల ఖరీదులో రు. 2/- తగ్గించి M. O. పంపిన యెడల పోస్టేజి మేమే భరించి రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలము.

వివరములకు:

వాహినీ పబ్లిషింగ్ హౌస్,

గవర్నరు పేట, విజయవాడ-2.

VTS/V/80

తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అతి ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత ఇది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం పండునుఎవరైనా చేయవచ్చునువిశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)